

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

17 జులై 2025 పేజీలు : 08 గురువారం


మెట్టప్రాంత యువత

## బంగారు భవిష్యత్తు కోసం



- ఆగస్టు 1, 2 తేదీల్లో ఆత్మకూరులో మెగా జాబ్‌మేళా
- హాజరు కానున్న 50 జాతీయస్థాయి సంస్థలు
- సుమారు 1400 మంది యువతకు స్పాట్‌లో ఉద్యోగాలు
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- మర్రిపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఆనం, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

>> 2లో..

అను'మతుల్లేకుండా'..

## బహుళ అంతస్తుల నిర్మాణం



- మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం
- లక్షల్లో చేతులు మారాయని ఆరోపణలు..
- దీని వెనుక ఎవరి హస్తం ?

కావలి, మేజర్‌న్యూస్ :

కావలి పట్టణంలో నడిరోడ్డు సెంటర్ అయినా బహుళ అంతస్తుల నిర్మాణం జరుగుతున్న ప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపో వడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఉషా నర్సింగ్ హెూమ్ బజార్లు కార్నలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణం కూడా ఇలాంటివి కావలిలో ఎన్నో కోకొల్లలుగా ఉన్న ప్పటికీ అధికారులు తమ స్వలాభం కోసం లక్షల్లో డబ్బులు ముట్ట చెప్పినట్లు భవన యజమానులు కావలి పట్టణంలో తమ వాదనను వినిపిస్తున్నారు. అయితే ఈ బహుళ అంతస్తులపై ఎందుకని అధికారులు మౌనం వహించారు. దీని వెనక రాజకీయ నాయకుల హస్తం

- 2లో

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో

## సీఎం చంద్రబాబు భేటీ

భేటీలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



2లో




# మెట్టప్రాంత యువత బంగారు భవిష్యత్తు కోసం

- ఆగస్టు 1, 2 తేదీల్లో ఆత్మకూరులో మెగా జాబ్‌మేళా
- హాజరు కానున్న 50 జాతీయస్థాయి సంస్థలు
- సుమారు 1400 మంది యువతకు స్పాట్‌లో ఉద్యోగాలు
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- మర్రిపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఆనం, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తు కోసం మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం మర్రిపాడు మండలంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి సుమారు 5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపకులు చేశారు. తొలుత మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నారై కొర్రపాటి ప్రియా దంపతుల సహకారంతో ఏర్పాటుచేసిన శంకర్ నేత్రాలయ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని , మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ బస్సులను మంత్రి ఆనం, ఎమ్మెల్యే సురేష్ ప్రారంభించారు. పది రోజులపాటు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మంచి కంటి చూపును పొందాలని సూచించారు. అనంతరం మర్రిపాడు గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం 95 లక్షలతో జల్జీవన్ మిషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 8 సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మర్రిపాడులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ. 2.54 కోట్లతో అదనపు తరగతి గదులు, మౌలిక వసతుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మర్రిపాడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కోల్డ్ స్టోరేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1, 2 తేదీల్లో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇప్పటికే సుమారు 30 జాతీయ స్థాయి కంపెనీలు జాబ్‌మేళాకు హాజరయ్యేందుకు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. మరో 20 కంపెనీలు కూడా పాల్గొంటాయని మంత్రి స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వెబ్సైట్లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి సూచించారు. జాబ్ మేళాలో అభ్యర్థుల అర్హతల మేరకు తక్షణమే సుమారు 1400 వరకు ఉద్యోగాలను ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన యువత అందరూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం జాబ్‌మేళా రిజిస్ట్రేషన్లకు సంబంధించి క్యూఆర్ కోడ్‌ను మంత్రి ఆవిష్కరించారు.

### 6 కోర్సులతో ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల : ఆనం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ మేరకు విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతమైనట్లు మంత్రి తెలిపారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల భవనాల ఏర్పాటుకు 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా ఆర్డిఓ ఎంపిక చేసినట్లు చెప్పారు. ఆరు కోర్సుల్లో ఒక్కొక్క కోర్స్‌కు 60 మంది చొప్పున మొత్తం 300 మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు మంజూరైనట్లు చెప్పారు. కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్, ఈసీఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్, డేటా సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మొదలైన కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. నెల్లూరులోని విఆర్‌ఐపీఎస్‌లో తాత్కాలికంగా తరగతులు మొదలు పెట్టేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. యువతీ యువకులకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. అన్ని అనుమతులు పూర్తయితే ఈ ఏడాది నుంచి ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభమయ్యే అవకాశముందని చెప్పారు.

### సోమశిల జలాలతో మర్రిపాడును సస్యశ్యామలం చేసేందుకు భగీరథ యత్నం : ఆనం

సోమశిల జలాలను మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలానికి తీసుకొచ్చి రైతుల కళ్ళల్లో ఆనందం నింపడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఆనం చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తాను మంత్రిగా పనిచేస్తున్నప్పుడు 1800 కోట్లతో సోమశిల నీటిని మర్రిపాడు తీసుకొచ్చేందుకు కృషి చేశామని, అనంతరం వచ్చిన పాలకులు ఈ పనులను విస్మరించినట్లు చెప్పారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో సోమశిల హైలెవెల్ కెనాల్ పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. నాయుడు పల్లి, పొంగూరు రిజర్వాయర్లను మొదట పూర్తి చేసి సోమశిల జలాశయం నుంచి ఐదు టీఎంసీల నీటిని మర్రిపాడుకు అందించేందుకు పనులు మొదలు పెడుతున్నట్లు చెప్పారు.

రెండేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేసి మర్రిపాడు మండలంలో ఒక లక్ష కుటుంబాలకు తాగునీరు, 80వేల ఎకరాలకు సాగునీరు అందించి మర్రిపాడు మండలాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా తామంతా పనిచేస్తున్నట్లు చెప్పారు.

### ప్రతి ఇంటికి వెళతాం.. ప్రభుత్వ విధానాలను వివరిస్తాం : ఆనం

అభివృద్ధి, సంక్షేమ లక్ష్యంగా గత ఏడాది కాలంగా తమ ప్రభుత్వం సుపరిపాలన అందించిందని, ప్రతి ఇంటికి వెళ్లి తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, తమ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తామని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లను పెంచి అందిస్తున్నామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నామని చెప్పారు. రికార్డు స్థాయిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం డబ్బులు ఇచ్చామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా రైతులు అందిస్తామని మంత్రి చెప్పారు. ఇదే స్ఫూర్తితో రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి సంక్షేమాన్ని మహా ఉద్యమంలా కొనసాగిస్తామని చెప్పారు. మంత్రి పర్యటనలో ఆర్డీవో పావని, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, సీడాప్ అధికారి హైమావతి, తహసిల్దార్ అనిల్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ


### భేటీలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బుధవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో జరిగిన భేటీలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రానికి సంబంధించి ఆర్థిక అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రితో చర్చించారు. భేటీలో కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

# అను'మతుల్లేకుండా'.. బహుళ అంతస్తుల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)




ఉందా.. అనేది ప్రజలకు అర్థంకాని ప్రశ్నగా మిగిలిపోయింది. అదే కావలి పట్టణంలో ఒక సామాన్య మానవుడు ఎక్కడో మారుమూల ప్రదేశంలో ఇల్లు కట్టుకుంటుంటే ఆ ప్రాంత సచివాలయం టౌన్ ప్లానింగ్‌వారు వెళ్లి పర్మిషన్ ఉందా.. లేదా.. లేకపోతే ఆపి వేయాలని వారి మీద దౌర్జన్యం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ అంతో ఇంతో ఆ భవన యజమానులు ముట్టచెప్పడంతో వారు మౌనంగా వెళ్లిన సందర్భాలు కూడా కోకొల్లలుగా ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో ఎన్నో అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు జరిగాయని, ప్రత్యామ్నాయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఈ ప్రభుత్వం కూడా అలాగే వ్యవహరిస్తుందని కావలి నియోజకవర్గం పట్టణ ప్రజలు జోరుగా చర్చించుకోవడం విశేషం. ఇప్పటికంటే గత ప్రభుత్వమే మేలు కదా.. అనే సందర్భాలు కూడా కావలి పట్టణంలో అక్కడక్కడ కొంత మంది ప్రముఖులు కూర్చున్నప్పుడు మాట్లాడుకోవడం గమనార్హం. ఏది ఏమైనా అప్పటికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతైనా మేలు జరుగుతుందనే నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే.. ఈ ప్రభుత్వంలో అక్రమాలకు, అన్యాయాలకు నిలయమైపోయింది. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అయినా.. ఇలాంటి ఆక్రమణలు జరగకుండా నియంత్రించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ జరిపించి, బహుళ అంతస్తులు యజమానుల దగ్గర వసూలు చేస్తున్న లక్షల రూపాయలు వెనుక గల అసలు రహస్యం ఏమిటో.. తెలుసుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇటు ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

# ఇళ్ల నిర్మాణాలు నాణ్యతతో నిర్మించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని కొండాయపాలెం లే అవుట్‌లో నిర్మిస్తున్న హౌసింగ్ నిర్మాణాలను నెల్లూరు జిల్లా పిడి వేణు గోపాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ నిర్మించే ఇళ్లకు నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్‌కి సూచనలిచ్చారు. ఇంటి నిర్మాణాలను మార్చి నెలాఖరు లోపల పూర్తి చేయాలని హౌసింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఉదయగిరి డీఈ పీరాన్ ఉదయగిరి ఏఈ రామకృష్ణ, ఉదయగిరి వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్ష, సీతారాంపురం వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రాయుడు పాల్గొన్నారు.



## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని సమర్థించడం మంచిది కాదు

**టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు**



**కావలి, మేజర్‌న్యూస్ :** కోవూరు అధికార పార్టీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకుండా సమర్థించడం సరైన పద్ధతి కాదని కావలి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులుతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు మహిళల్లోకాన్నే కించపరచబడమేనని దారుణమైన సంఘటనని తెలిపారు. తను చేసిన అసభ్య వ్యాఖ్యలను సమర్థించుకోవడం మహిళా లోకం ఆగ్రహించిందని ఇప్పటికైనా తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని తెలిపారు. ఒక మహిళ శాసనసభ్యురాలపై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కోర్టు సైతం తప్పు పట్టిందని గుర్తుచేశారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన నేతలపై వైసీపీ పార్టీ ఏనాడు ఎలాంటి చర్యలు తీసుకోలేదని లేదు కదా ప్రశ్నించే వారిపైనే అక్రమ కేసులు పెట్టించారని అధికారం కోల్పోయిన ఇంకా మహిళల పట్ల అదే విధంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 50వేల ఓట్ల మెజార్టీతో వైసిపి నేత ప్రసన్నకుమార్ రెడ్డిపై గెలిచిన వేమిరెడ్డి దంపతులు మంచి ప్రజా సంబంధాలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నిరంతరం ప్రజల మధ్యలో ఉంటున్నారని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో వైసిపి జెండా పట్టుకోవడానికి కార్యకర్తలు కూడా కరువయ్యారని, ఇటువంటి పరిస్థితుల్లో జగన్ మెప్పు కోసం మహిళా ఎమ్మెల్యేను కించపరుస్తూ ప్రసన్న రెడ్డి వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఉన్నత న్యాయ స్థానాలు సైతం తప్పుబట్టాయి. కానీ జగన్ మోహన్‌రెడ్డి మాత్రం ఇంతవరకు స్పందించకుండా ప్రసన్నకుమార్‌రెడ్డిని వెనుకేసుకురావడం దేనికి సంకేతం అని ప్రశ్నిం చారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ రాజకీయ చరిత్ర జగన్‌రెడ్డిని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కొనలేక వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూస్తూ వ్యక్తిగత విమర్శలు చేస్తూ వ్యక్తిత్వ ఆసనానికి పాల్పడడం అత్యంతమైన చర్యని వైసిపి పార్టీ స్థాపించిన నాటి నుంచి ఇదే నీచ రాజకీయం కొనసాగిస్తుందని తెలిపారు. వెంటనే మహిళ నేతలకు మహిళలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరివిది ప్రసాద్, కమర్‌బాబు, కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు హర్ష, య.బేగం మహిళలు పాల్గొన్నారు.

## నిందితుల్ని కఠినంగా శిక్షించాలని నిరసన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల ఆల్ ఖైర్ ఫంక్షన్ లో ఆర్థిక లావాదేవీల కారణంగా షేక్ మహమ్మద్ హామీద్ను అత్యంత దారుణంగా హత్య చేసిన గుంటుపల్లి ఉమర్ ఆలి, హనీఫ్ లను కఠినంగా శిక్షించాలని బుధవారం ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు రోడ్డుపై బైఠాయించి నినాదాలతో కూడిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన హామీద్ను హత్య చేసిన నిందితులను ఇంతవరకు పోలీసులు అదుపులోకి తీసుకోక పోవడం తో పాటు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని భాధితులు కన్నీరు మున్నీరయ్యారు హామీద్‌ను ఒక మేకపోతును నరికినట్టుగా నరికారని నిందితులు వారైనా వదలకూడదని మండిపడ్డారు సంఘటనకు సంబంధించి తా ము వీడియోలు తీయకపోతే పరిస్థితి ఏమిటని వాపోయారు అసలైన నిందుతూ లను పట్టుకోకుండా విచారణ పేరుతో కొంతమందిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హామీ ద్ హత్య లో వారితోపాటు మరికొందరి ప్రమేయం కూడా ఉందని వారందరిని విచారించి శిక్షించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు సమాచారం అందుకున్న ఎస్సై శ్రీనివాసులు తన సిబ్బందితో బస్టాండ్ సెంటర్కు చేరుకుని నిరసనకారులతో చర్చించారు రెండు రోజుల్లో నిందితులను పట్టుకుని మీకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు నిరసనను విరమించారు అనంతరం బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా నినాదాలతో చేస్తూ పోలీస్ స్టేషన్ చేరుకొని అక్కడ సైతం నిరసన వ్యక్తం చేశారు పోలీసులు గట్టి హామీ ఇవ్వడంతో అక్కడ నుంచి వెనితిరి గారు అలాగే ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో గండిపాలెం మార్గంలో హత్య కేసులో నిందితులైన ఓ సెల్ఫోన్ దుకాణంపై నిరసన కారులు రాళ్ల దాడి చేశారు ఈ దాడిలో నేమ్ బోర్డు ను ధ్వంసం చేశారు.

### కారేడు భూసేకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న

## గ్రామస్తులకు అండగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా కరేడు రామకృష్ణాపురం గ్రామం ఎస్టీ కాలనీలో వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్‌తో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గ్రామస్తులతో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బలవంతపు సేకరణ నిర్ణయంతో గ్రామస్తుల ఇబ్బందులను వారు అడిగి తెలుసుకున్నారు. భూములు ఇచ్చేందుకు ఒప్పుకోమని ఎట్టి పరిస్థితుల్లో తమ ఇళ్లను ఖాళీ చేసి వెళ్ళేది లేదని గ్రామస్తులు తెలిపారు. మా భూముల కోసం ప్రాణాలైనా అర్పిస్తాం కానీ ఇక్కడ నుంచి మరోచోటికి వెళ్లబోమన్న తమ ఆవేదనను వైసీపీ నేతలకు తెలియజేశారు. కరేడు రైతులకు అండగా వారి సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. ప్రభుత్వం బలవంతపు భూసేకరణను కొనసాగిస్తే రైతులుతో కలిసి వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తూచట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు.

## కాలువలపై శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దు

**కమిషనర్ వై.ఓ నందన్**



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువలలో పూడికతీత పనులు చేపట్టేందుకు అడ్డంకిగా ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను క్రమం తప్పకుండా చేపట్టేలా సచివాలయ శానిటేషన్ విభాగం కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం స్థానిక చేపల మార్కెట్ ప్రాంగణాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ, క్రయవిక్రయాలలో నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. చేపల మార్కెట్ ప్రాంగణం ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షించాలని వార్డు సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కందమూరు గ్రామంలో దాదాపు 2.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కందమూరు - ఉప్పుటూరు ప్రధాన రహదారి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే 90 రోజుల్లో ఈ రోడ్డు ను పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలియజేయడం జరిగింది. సంవత్సర కాలంలోనే నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పనులను అద్భుతంగా చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నెల్లూరు రూరల్‌లో 100కి 100శాతం గెలవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ టిడిపి నియోజకవర్గ స్థాయి నాయకులు, పలు గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలు నాన్యాతతో నిర్మించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని కొండాయపాలెం లేఔట్‌లో నిర్మిస్తున్న హౌసింగ్ నిర్మాణాలను నెల్లూరు జిల్లా పిడి వేణుగోపాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ నిర్మించే ఇళ్లకు నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్ కి సూచనలు ఇవ్వడం జరిగింది. ఇంటి నిర్మాణాలను మార్చి నెలాఖరు లోపల పూర్తి చేయాలని హౌసింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి డీ ఈ పీరాన్ ఉదయగిరి ఏఈ రామకృష్ణ, ఉదయగిరి వర్క్ ఇన్స్‌ఫెక్టర్, హర్ష సీతారాంపురం వర్క్ ఇన్స్‌ఫెక్టర్ చంద్రరాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్సుల రెన్యువల్ ప్రక్రియను ప్రణాళికబద్ధంగా చేపట్టండి

## కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో వ్యాపార, వాణిజ్యాలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ ల రెన్యువల్ ప్రక్రియను ప్రణాళికబద్ధంగా చేపట్టాలని కమిషనర్ వై.ఓ నందన్ సచివాలయ వార్డు శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో నాట్ ట్రేస్డ్, డబల్ ఎంట్రీ, పర్మినెంట్లీ క్లోజ్డ్ ట్రేడ్లను గుర్తించి శానిటేషన్ కార్యదర్శి డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు విధుల హాజరును సంభంధిత శానిటేషన్ అధికారులు, వార్డు సచివాలయం శానిటేషన్ కార్యదర్శి, మేస్త్రీలు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్మికుల మస్టర్ హాజరును పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి పరిశీలించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహారించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిఒక్క సచివాలయం పరిధిలో వారంలో కనీసం ఐదు రోజులు తప్పనిసరిగా ఫాగింగ్ ప్రక్రియను, దోమల నివారణ పిచికారి మందులను స్ప్రేయింగ్ చేయించాలని ఆదేశించారు. డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న కాలువలు, పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిషేధించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి ప్రత్యామ్నాయంగా జౌళి, వస్త్ర, జనప, నార సంచుల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా నగరవ్యాప్తంగా వివిధ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలని కమిషనర్ తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి, రవాణా, నిల్వ, క్రయ విక్రయాలపై పూర్తిస్థాయిలో నిషేధం విధించి ఉన్నామని, క్రమం తప్పకుండా సంబంధిత దుకాణాలపై దాడులు నిర్వహించి భారీ స్థాయిలో జరిమానాలు విధించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, సూపరింటెండెంట్ సులోచన, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆత్మకూరులో దోమలు ఫుల్.. నివారణకు చర్యలు నిల్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం మున్సిపాలిటీ అన్నపేరేకానీ జనాల అవస్థలు గురించి అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మున్సిపల్ కేంద్రంగా ఉన్న ఆత్మకూరులో కోతులు, కుక్కలు, గోమాతల బెడద తీవ్రంగా ఉంటూ జనాలు ఆందోళనకు గురవుతూ తరచూ ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉండడం, పట్టణ మధ్యలో పంటకాలువలు కూడా ఉండడంతో దోమలు విపరీతంగా ఉన్నాయి. జనాలు మెష్‌లు, దోమతెరలు తదితర ఎంతగా నివారణ చర్యలు చేపడుతున్నా దోమలు తగ్గడం లేదు. ఏళ్ళతరబడి పట్టణంలో బ్లీచింగ్ చల్లడం కానీ, ఫాగింగ్ చేయించడం కానీ, మలాథియాన్ పిచికారి చేయించడం కానీ లేనేలేదు. మున్సిపాలిటీలో ఏళ్ళ తరబడి దోమల నివారణకు మున్సిపాలిటీ తరపున చర్యలు లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. మున్సిపాలకులు ఈ దోమల నివారణ గురించి ఏమాత్రం ఆలోచించి కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన దాఖలాలు లేవు. అధికారులు కూడా ఈవిషయమై నిర్లక్ష్యంగా ఉన్నారన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. ఎవరైనా ప్రముఖులు పర్యటించే సందర్భంగా రోడ్లపై బ్లీచింగ్ దర్శనమిస్తుందే తప్ప పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించే పరిస్థితి లేదు. గతంలో ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, మలాథియాన్ పిచికారి చేయించడం జరుగుతుండేది. నాలుగేళ్ళుగా అలాంటి పరిస్థితి లేదని సర్వత్రా విమర్శిస్తున్నారు. పాలకులపై కూడా విమర్శలు తీవ్రంగానే ఉన్నాయి. మరి పాలకులు, అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

## పెళ్లిరోజు మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** విశ్రాంతి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మాశిలామణి, నిర్మల దంపతులకు పెళ్లిరోజు వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని, ఆశీర్వాదాలు అందించారు. డిఎం అండ్ హెచ్ఓగా బాధ్యతలు నిర్వహించి, వింజమూరులో చిన్నపిల్లల వైద్య నిపుణులుగా ప్రజా వైద్యశాలను ఏర్పాటు చేసి, నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గాలలోని ప్రజలకు చిన్నపిల్లలకు, 24 గంటలు వైద్యం అందిస్తూ పేరు ప్రఖ్యాతలు ఘటించిన డాక్టర్ మాశిలామణి, నిర్మల దంపతుల పెళ్లిరోజు మహోత్సవాన్ని పురస్కరించుకొని, వింజమూరులోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని దంపతులకు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలలలో నిర్వహిస్తున్న వైద్య సేవలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి, పేదలకు వైద్యం అందేలా చూడాలని తెలిపారు. అనంతరం డాక్టర్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. డాక్టర్ కుమార్తె ప్రీతికతో మాట్లాడుతూ మీ నాన్న వలె డాక్టర్ చదివి మీ సేవలో తిరిగి మెట్టవాసులకు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బంధుమిత్రులు ఉన్నారు.

# జీతాల పెంపు కోసం విధులు బహిష్కరించిన కార్మికులు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఇంజనీరింగ్ విభాగం కార్మికులు తమ జీతాల పెంపు కోసం విధులు బహిష్కరించి సమ్మె చేస్తూ ఉన్నారు. బుధవారం నుండి మిగతా విభాగాల కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరవదిక సమ్మెలోకి వెళ్లారు. నెల్లూరు నగరపాలక సంస్థలో కూడా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం ఉదయం అన్ని విభాగాల కార్మికులు విధులు బహిష్కరించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రత్యేకంగా తొమ్మిదో వార్డు శానిటేషన్ పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు పిలిచిన టెండర్లు రద్దు చేయాలని అన్ని విభాగాల కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమ్మెలో భాగంగా బుధవారం ఉదయం బారాషహీద్ దర్గా గ్రౌండ్స్ నుండి నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రధాన గేటు వరకు భారీ నిరసన ర్యాలీ అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మా కడుపులు కొట్టొద్దు. కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించొద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉదయం నుండే ప్రధాన గేటు వద్ద భారీగా మోహరించిన పోలీసులు కార్మికులను లోపలికి వెళ్ళనీయకుండా గేటు వద్దే అడ్డుకున్నారు. ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ ధర్నా శిబిరం వద్దకు రావడంతో యూనియన్ నాయకులు కార్మికులు సమస్యలతో కూడిన వినతి పత్రం మేయర్‌కు సమర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. 9వ వార్డు టెండర్ల విషయం వెంటనే పరిశీలిస్తానని వ్యక్తిగతంగా మంత్రితో మాట్లాడి సమస్య సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని, ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నెల్లూరు రూరల్ కార్యదర్శి కే.పెంచల నరసయ్యలు మాట్లాడారు. గత మూడు రోజుల నుండి ఇంజనీరింగ్ విభాగం కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారని అన్నారు. నేడు అన్ని విభాగాల కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళ్లడం జరిగిందని అన్నారు. దీనికి కారణం ప్రభుత్వ మండి వైకరేనని ఇప్పటికైనా నిర్లక్ష్యం విడనాడి కార్మికులు ఉద్యోగుల సమస్యల పట్ల దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి నుండి చాలీచాలని జీతాలతో అప్పులతో పస్తులతో గడుపుతూ ఏనాటికైనా పర్మినెంట్ అవుతామని ఆశతో పని చేస్తున్న కార్మికుల ఆశలపై కాంట్రాక్టర్ అనే పిడుగు వేసి కూటమి ప్రభుత్వం కార్మికులకు అన్యాయాన్ని చేస్తున్నదని అన్నారు. కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం కార్మికుల పొట్ట కొట్టడం మంచి పద్ధతి కాదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనిది నెల్లూరు నగరపాలక సంస్థలో ప్రైవేటు కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చేందుకు మంత్రి శ్రీకారం చుట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. 9వ వార్డులో పిలిచిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని, 60 సంవత్సరాల నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి ప్రజలు, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పక్షాలు మద్దతుని, అండని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సిఐటియు నాయకులు పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, సుధాకర్, కోటేశ్వరరావు, మాలకొండయ్య, డివైఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి బీపీ నరసింహ, ఐద్వా నెల్లూరు నగర కార్యదర్శి కత్తి పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మట్టిపాటి శ్రీనివాసులు, లోకేష్, కామాక్షమ్మ, సుజాతమ్మ, వజ్రమ్మ, కొండమ్మ, సలోమి, అశోక్, రాంబాబు, షబ్బీర్, రమేష్, కొండమ్మ చంద్రమ్మ బాలు ముని తదితరులు పాల్గొన్నారు.

# సీహెచ్‌సీని అర్ధరాత్రి ఎమ్మెల్యే కాకర్ల ఆకస్మిక తనిఖీ

**డయాలసిస్ వార్డు, జనరల్ వార్డును క్షుణ్ణంగా పరిశీలన**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రజారోగ్య రక్షణ కోసం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంగళవారం అర్ధరాత్రి వింజమూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 12 గంటల సమయంలో ఆస్పత్రి ప్రాంగణంలోనికి చేరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రాత్రి విధుల్లో లో ఉన్న, డాక్టర్ శ్వేతతో కలిసి ఆసుపత్రిలోని, డయాలసిస్ వార్డు, జనరల్ వార్డులను, తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో డాక్టర్లు సిబ్బంది ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మెడిసిన్ అందుబాటులో ఉంచుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అర్ధరాత్రి ఆసుపత్రిని తనిఖీ చేయడం పట్ల అధికారుల్లో ఆందోళన మొదలైంది. ఎప్పుడు ఏ కార్యాలయానికి వస్తారో, ఏమి వివరాలు అడుగుతారో, ఎవరిపై వేటుపడుతుందోనని, అధికారుల అప్రమత్తమయ్యారు. ప్రజల కోసం పరితపించే ఇటువంటి ఎమ్మెల్యేని గతంలో ఎన్నడూ చూడలేదని సీనియర్ సిటిజెన్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, కార్యాలయం సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

**భూగర్భ డ్రైనేజీ కార్మికులు రక్షణ ఉపకరణాలు**

# తప్పనిసరిగా వినియోగించాలి : కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** విధుల నిర్వహణలో భూగర్భ డ్రైనేజీ కార్మికులు రక్షణ ఉపకరణాలను తప్పనిసరిగా వినియోగించాలని కమిషనర్ వైఓ నందన్ సూచించారు. 'జాతీయ నమస్తే డే'ను పురస్కరించుకొని నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని భూగర్భ డ్రైనేజీ క్లీనింగ్ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు సర్టిఫికెట్ అప్రిసియేషన్ ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను కమిషనర్ అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ.. కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఐదు లక్షల రూపాయల వరకు వైద్య సేవలకు గాను ఆయుష్మాన్ భవ కార్డుల ద్వారా ప్రతి ఒక్క కార్మికునికి ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ పనులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ విధుల సందర్భంలో కార్మికులందరూ తప్పనిసరిగా రక్షణ ఉపకరణాలను ధరించాలని కమిషనర్ సూచించారు. కార్మికులకు రక్షణ కల్పించడమే ప్రాధాన్యతగా భూగర్భ డ్రైనేజీ కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన రక్షణ ఉపకరణాలను అందించి వారి సేవలను వినియోగించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ అనిల్, ఏఈ నరేంద్ర, పీఎంయు సాయి కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌గా గున్నం సుశీల ఏకగ్రీవంగా ఎన్నిక

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్‌గా గున్నం సుశీల ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్ తిరుమలయ్య తెలిపారు ఇప్పటివరకు ఉప సర్పంచ్ గాబాధ్యతలు నిర్వహిస్తున్న మిడదాల జయలక్ష్మి ఇటీవల వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు. ఈ రాజీనామాను జిల్లా అధికారులు ఆమోదించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం వింజమూరు పంచాయతీ కార్యాలయంలో ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా పంచాయతీరాజ్ ఏఈ తిరుమలయ్య వ్యవహరించారు. వింజమూరు పంచాయతీలో మొత్తం 20 వార్డులు ఉండగా, 18 మంది వార్డు సభ్యులు ఈ ఎన్నికకు హాజరయ్యారు. 4వ వార్డు సభ్యులు ఆనంగి సురేష్, 17వ వార్డు సభ్యులు వెంకటరత్నం గైర్హాజరయ్యారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుమలయ్య, వార్డు సభ్యులు ఎవరైనా పోటీ చేయవచ్చునని, ఇంకొక వార్డు సభ్యులు బలపరచాలని తెలిపారు. 11వ వార్డు సభ్యురాలు గున్నం సుశీల ఉప సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేశారు. మిగతా వారెవరు నామినేషన్ చేయకపోవడంతో, ఒకే ఒక నామినేషన్ రావడంతో, రిటర్నింగ్ అధికారి, గున్నం సుశీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, సర్పంచి సృజన, పంచాయతీ కార్యదర్శి రామారావు, రిటర్నింగ్ అధికారి సమక్షంలో, ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ నల్లగొండ్ల సృజన, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, శాలువాలు పూలమాలలతో ఘనంగా, గున్నం ప్రసాద్ రెడ్డి, సుశీల దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వింజమూరు ఉపసర్పంచ్ గున్నం సుశీల



మాట్లాడుతూ.. వింజమూరు పంచాయతీ ఉప సర్పంచ్‌గా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న వార్డు సభ్యులకు, సర్పంచ్ సృజనాకి, గ్రామ ప్రజానీకానికి, నాయకులకు, అధికారులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటివరకు వైసీపీ ఖాతాలో ఉన్న వింజమూరు పంచాయతీ, టీడీపీ ఖాతాలోకి చేరింది. గత రెండు నెలల క్రితం సర్పంచి సృజన టిడిపి పార్టీలో చేరారు. గున్నం సుశీల బిజెపి అభ్యర్థి అయినందున, ఉప సర్పంచ్ కూడా కూటమి ఖాతాలోకి చేరింది. ఈ సందర్భంగా, వింజమూరు పుర ప్రముఖులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి, భీమరెడ్డి రామిరెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, యల్లాల రఘురామిరెడ్డి, కోడూరు నాగిరెడ్డి, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు ఉప సర్పంచ్‌గా ఎన్నికైన సుశీలను అభినందించారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రటిక్ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్స్‌కు ఎన్నికల జాబితా నిర్వహణ ఎలక్ట్రోలర్ మేనేజ్మెంట్ శిక్షణ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 118- నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రర్ అధికారి, 118- నెల్లూరు రూరల్ నియోజకవర్గం, నెల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 5వ బ్యాచ్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం 48 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డిటి జమీర్ బాష, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్‌గా నియమించడం అభినందనీయం

▶ **లోకసత్త నేత మాలకొండారెడ్డి**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత నిజాయితీ పరులుగా, నిడారంబరునిగా, ప్రజల మనిషిగా పేరు ప్రఖ్యాతలు గాంచి, రాష్ట్ర ప్రజలందరి అభిమానాన్ని పొందిన పూసపాటి అశోక్ గజపతి రాజును గోవా గవర్నర్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల లోకసత్త నేత మాలకొండారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులుగా 25 సంవత్సరాలు కృషి చేశారని కేంద్ర విమానయాన శాఖ మాత్యులుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభ వ్యవహారాల లాంటి శాఖలకు మంత్రిగా విశిష్ట కృషిచేసి ప్రజల అభిమానాన్ని పొందిన మహనీయుడు అశోక్ గజపతిరాజు అని కొనియాడారు. తన తండ్రి పివిజి రాజు గొప్ప ధాతృత్వానికి మారుపేరుగా నిలిచిన కుటుంబంలో జన్మించిన అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్ర ప్రజలకు చేసిన సేవలు ప్రశంసనీయం అన్నారు. అశోక్ గజపతిరాజు చేస్తున్న నిస్వార్ధ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం గోవా గవర్నర్‌గా నియమించటం అభినందనీయం.

## దొంతాలి, అంబాపురం గ్రామాలలో పొలంపిలుస్తుంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని దొంతాలి, అంబాపురం గ్రామాలలోపొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి రైతు కు అన్నదాత సుఖీభవ వస్తుందని తెలియజేశారు. అలాగే ఆధార్‌తో పొలం లింక్ కానీ ఎడల మీసేవ కేంద్రంకి వెళ్లి లేదా సచివాలయంలోని విఆర్ఓ ను కలిసి ఆధార్ లింకు చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పొలము ఉండి అన్నదాత సుఖీభవ జాబితాలో లేని రైతులు వ్యవసాయ అధికారులు కలిసి సరి చేసుకోవాల్సిందిగా తెలిపారు. అనంతరం నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి నాగమోహన్ మాట్లాడుతూ.. గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందువలన వరి పోలములో మైట్ (నల్లి) ఎక్కువగా ఉందని తెలిపారు. దీని నివారణకు లీటర్ నీటికి 2 ఎంఎల్ ప్రోఫోనోఫాస్ కానీ, లీటర్ నీటికి ఒక ఎంఎల్ ఓ మైట్ కానీ పిచికారి చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# పునరావాసమా.. పెట్రోల్ పైప్ లైన్ నిర్మాణం మార్చడమా.. ఏదో తేల్చండి?

▸ కరాఖండిగా చెప్పిన కృష్ణపట్నం గ్రామస్తులు ▸ సమాధానం చెప్పలేకపోయిన బిపిసిఎల్ అధికారులు ▸ స్వల్పకాలిక ప్రయోజనాలు మాకొద్దు..

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పెట్రోలియం పైపు లైన్ నిర్మాణం గ్రామంలో ఏ మాత్రం వద్దు అని మరోచోటకు మార్చుకోవాలని లేదంటే పూర్తిస్థాయిలో కృష్ణపట్నం గ్రామాన్ని మరోచోటకు తరలించి పునరావాసం కల్పించి తర్వాత పనులు చేసుకోవాలని కృష్ణపట్నం గ్రామస్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రాజెక్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం అర్కాటి పాలెం గ్రామంలో పైప్ లైన్ వివాదం పట్ల భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, రెవెన్యూ శాఖ అధికారులు మూడు గ్రామాలైన అర్కాటి పాలెంతోపాటు రాంనగర్, స్థానిక దళిత వాడ గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించగా ఈ సమావేశంలో మూడు గ్రామాల ప్రజలు తోపాటు కృష్ణపట్నం గ్రామస్తులు తీవ్రంగా అభ్యంతరం చెప్పారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, తాసిల్దార్ స్వప్న, ప్రాజెక్ట్ అధికారులు మూడు గ్రామాల ప్రజలతో చర్చ జరిగినప్పటికీ సఫలం కాలేదు. ప్రాజెక్ట్ నిర్మాణానికి మేము వ్యతిరేకంగా చెప్పడం లేదని మా ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రాజెక్టులు మాకు వద్దు అని చెబుతున్నామని అన్నారు. ఇప్పటికే కంపెనీల వల్ల మోసపోయామని ఇంకా మోసపోలేమన్నారు. కనీసం పంచాయతీలో మీటింగ్ పెట్టకుండానే పైప్ లైన్ మ్యాప్ ఏవిధంగా వేస్తారని కృష్ణపట్నం గ్రామస్తులు ప్రశ్నించారు. ఇదివరకు ప్రాజెక్టులో పని చేసే కార్మికులకు బెల్లం అరటిపండు పెట్టే వారిని ఇప్పుడు అది కూడా మానేశారని చివరకు పెట్రోల్ తో ప్రాణాలు తీస్తారా అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ అధికారులకు గ్రామస్తులకు మధ్య సమన్వయం కుదరలేదు. శాంతియుతంగా మాట్లాడుకున్నప్పటికీ గ్రామస్తులు వ్యతిరేకించారు. పైపులైను నిర్మాణం చేసుకోండి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ పైప్ లైన్ నిర్మాణం గురించి సమగ్రంగా స్క్రీన్ ద్వారా వివరిస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చెప్పగా గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారు.



గ్రామస్తుల డిమాండ్ ను అధికారులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు ఆవుల గోవిందయ్య, బుచ్చింగారి పోలయ్య, కటారి శీనయ్య, కొండూరు ఏడుకొండలు, వావిల వెంకట రమణయ్య, మేకల రమణయ్య, కె.రామయ్య, కే.శీనయ్య, ఆవుల లక్ష్మయ్య, అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణ పై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో, యువతతో అవగాహన కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు నెల్లూరు పోలీసులు. జిల్లా ఎస్పీ జీ.కృష్ణ కాంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భగస్వామ్యులు అయ్యేలా కార్యచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామాలలో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా మెగా ఉంచి, చెడు నడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిపై పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలపాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ

### రూ.1,76,82,596 కోట్ల పురుగుమందుల అమ్మకాల నిలిపివేత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని పలు ఎరువుల, పురుగు మందుల దుకాణాలను బుధవారం సెంట్రల్ స్క్వాడ్, విజిలెన్స్ అధికారులు వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వ హించారు. ఈ సందర్భంగా వినుకొండ ఏడీఏ సీహెచ్ రవికుమార్, ఒంగోలు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఎన్.రాఘవరావులు పలు దుకాణా ల్లో ఎరువులు, పురుగుమందుల క్రయ, విక్రయాల రికార్డులు, ఇన్వాయిస్ బిల్లులు, గోదాముల్లో నిల్వలను కుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం శ్రీబాలాజీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో రూ.1,27,64,437 కోట్లు, శ్రీనరహరి ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణంలో రూ.49,18,159 లక్షల చొప్పున మొత్తం రూ.1,76,82,596 కోట్ల పురుగు మందులకు సంబంధించి స్టాకు రిజిస్టర్, కంప్యూటర్ ఫార్మెట్లో ఏలాంటి సమాచారం లేనందున అమ్మకాలు నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నకిలీ పురుగుమందులు, విత్తనాలు, విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు నర్మోజీరావు, పీ.చెన్నారెడ్డి, ఉదయగిరి, కలిగిరి వ్యవసాయాధికారులు విజయబాస్కర్, జహీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలి

### ఏకేపీఎల్ సీఈఓ జగదీష్ పటేల్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు. బుధవారం కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ నందు ఆయన కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 18 డెస్క్‌టాప్ కంప్యూటర్లతో కూడిన ఎయిర్ కండిషన్డ్ కంప్యూటర్ సెంటర్, అన్ని రకాల పరికరాలతో కూడిన సైన్స్ ల్యాబ్ తో పాటు గ్రంథాలయం విభాగాన్ని ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. సీఈఓ తన సతీమణి చాందిని పటేల్, కుమారుడు యష్ పటేల్‌తో కలిసి కొత్త సౌకర్యాలను ప్రారంభించారు. ఈ సందర్భంగాపోర్టు సీఈవో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కంప్యూటర్ విద్య కలిగి ఉండాలన్నారు. సైన్స్ ల్యాబ్, లైబ్రరీ రెండూ విద్యాభివృద్ధికి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్‌ను తమ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, మెరుగైన విద్యా సౌకర్యాలను అందించడాన్ని ఉపాధ్యాయులు గ్రామస్తులు ప్రశంసించారు. అధికార పార్టీ నాయకులు కోదండ రామయ్య, హెడ్ మాస్టర్ సరళ, కృష్ణపట్నం, రాంనగర్, ఆర్కాటి పాళెం, గోపాలపురం గ్రామాల ప్రజలు పాల్గొని పోర్టు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

# వడ్డిపాలెం గ్రామంలో దాడులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత కారణాలవల్ల వడ్డిపాలెం గ్రామంలో బుధవారం రెండు వర్గాల మధ్య దాడులు జరిగినాయి. ఈ సంఘటన ఉదయాన్నే జరిగింది. ఈ నేపథ్యంలో మూ కుమ్మడి దాడులు వల్ల నష్టం వాటిల్లింది. ఇళ్లల్లో వస్తువులు వివిధ రకాల వస్తువులు పగలగొట్టారు. అదేవిధంగా కొన్ని వాహనాలను ధ్వంసం చేశారు. పరస్పరం దాడుల వల్ల గ్రామంలో అశాంతి వాతావరణం నెలకొన్నది. ఈ దాడుల్లో కొంతమంది తీవ్రంగా గాయపడగా వైద్య సేవలకు జిల్లా హాస్పిటల్ కు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసు శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని గ్రామస్తులను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ కేసులు నమోదు చేసింది.

# గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపుల జోరు..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలోని గ్రామాల్లో పరిశీలిస్తుంటే మద్యం బెల్ట్‌షాపులజోరు హుషారుగా కన్పిస్తున్నాయి. నాలుగైదు రోజులుగా మేజర్‌న్యూస్ గ్రామాల్లో పరిశీలిస్తుంటే జనాలనుండి తమ గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, తమ గ్రామంలో ఐదు మంది అని ఒక గ్రామం వారంటే తమగ్రామంలో నలుగురు, తమ గ్రామంలో ఇద్దరు అమ్ముతున్నారని చెబుతున్నారు. మండలంలోని చెర్లోయడవల్లి గ్రామంలో మాత్రం తద్భిన్నంగా చెప్పారు. ఆగ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే 10వేల రూపాయల జరిమానా విధించేలా ఆంక్షలు విధించుకొని కట్టుబాటు చేశారు. మండలంలో ఈ గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. గ్రామాలకు మద్యంను దుకాణాదారులే సరఫరాచేస్తుంటారని చెబుతున్నారు. మహిమలూరులో మద్యం దుకాణం ఉన్నందున సమీప రామస్వామిపల్లిలో మాత్రం బెల్ట్‌షాపులు లేవని చెబుతున్నారు. మద్యం దుకాణాలను ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని మహిమలూరులో ఏర్పాటు చేయగా అక్కడికెళ్ళి మద్యపానప్రియులు మద్యం తెచ్చుకోవడం కొంత తగ్గుతుందని అందరూ భావించగా గ్రామాలకే మద్యం సరఫరా అవుతుండడంతో మద్యం సేవించేవారి సంఖ్య కూడా పెచ్చుపెరిగిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొన్నిచోట్ల దేవుడిపాట అంటూ మద్యం విక్రయించేవారు కొంత నగదును చెల్లించి మద్యం విక్రయించేలా ఏర్పాట్లు జరగ్గా మరికొన్ని చోట్ల పంచాయతీవారికి నగదు చెల్లించే ఏర్పాటు జరిగిందని చెబుతున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు లేనేలేవని ప్రభుత్వం చెబుతుండగా గ్రామాల్లో ప్రజలు మాత్రం విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని చెబుతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి కట్టడి చర్యలు లేకుండా మౌనంగా చూస్తున్నారని, ఎవరైనా స్క్వాడ్ సిబ్బంది దాడులు నిర్వహించినపుడు మాత్రమే సంబంధిత వ్యక్తులను తీసుకెళుతుంటారని, వారు బెయిల్‌పై వచ్చి మళ్ళీ మద్యం విక్రయాలు సాగిస్తుంటారని కొందరు చెబుతుతున్నారు. ఏదేమైనా ఆత్మకూరు మండలంలోని గ్రామాల్లో మాత్రం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను సాగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలనుండి తెలుస్తోంది. ఈపరిస్థితి మహిళలకు కూడా ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరి అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# నలుగురు మృతుల కుటుంబాలకు కంచి ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన నలుగురి కుటుంబాల వారికి బుధవారం నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 40వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయాకుటుంబాలవద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేల రూపాయలవంతున ఆర్థికసాయమందించారు. రెండేళ్ళక్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడువందల మందికి ప్రతినిత్యంత ఉచితం అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేలరూపాయలవంతున స్వంత నిధులు అందించేలా గత ఏడాదిక్రితం ప్రారంభించి కొనసాగి స్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాసరథయాత్రావాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటిసరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా ఇటీవల మృతిచెందిన 2వవార్డుపరిధిలోని రాగి పెంచలయ్య కుటుంబాన్ని, 13వవార్డు పరిధిలో ఆళ్ళ బాలయ్య కుటుంబాన్ని, 18వవార్డు పరిధిలోని షేక్ చాంద్‌బాషా కుటుంబాన్ని, 23వవార్డు పరిధిలోని గజ్జల సునీత కుటుంబాన్ని, కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్థికసాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధళ్ళ వేణు, ట్రస్ట్ ప్రతినిధులు అచ్చోలు నరశింహారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రేరియన్‌లేని ఆత్మకూరు గ్రంధాలయం

## 15 సంవత్సరాలుగా ఇన్‌చార్జ్‌తోనే..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లా గ్రంధాలయ సంస్థ శాఖా గ్రంధాలయం ఒకటిన్నర దశాబ్దకాలంగా లైబ్రేరియన్ లేకుండానే ఇన్‌చార్జ్‌తోనే కొనసాగిస్తున్నారు. 2009లో ఇక్కడ లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న ఏ.గోవిందరెడ్డి రిటైర్ అయ్యారు. నాటి నుండి ఓంకారం శ్రీనివాసరాజు అనే లైబ్రేరియన్ మర్రిపాడు, సంగం, ఏఎస్‌పేటల్లో రెగ్యులర్ లైబ్రేరియన్‌గా, ఆత్మకూరు గ్రంధాలయ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. రెవిన్యూడివిజన్‌కేంద్రం, నియోజకవర్గకేంద్రం, వివిద శాఖల డివిజన్‌కేంద్రంగా, మండల కేంద్రంగా కొనసాగుతున్న ఆత్మకూరులో గ్రంధాలయానికి గ్రంధబాంఢాగారి లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిలువెత్తుసాక్ష్యంగా ఉంది. దశాబ్దాలతరబడి ఆత్మకూరు గ్రంధాలయానికి స్వంత భవనం లేకుండా అద్దెభవనం కొనసాగుతుండగా నాలుగేళ్ళక్రితం స్థానిక ఇందిరాగాంధీమహిళామండలి భవనాన్ని ఆభవ నిర్వాహకులు గ్రంధాలయానికి అప్పగించారు. అయితే లైబ్రేరియన్ మాత్రం ఇన్‌చార్జ్ గా శ్రీనివాసరాజును కొనసాగిస్తున్నారు. శ్రీనివాసరాజు విధుల నిర్వహణలో అత్యంత చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుంటారు. కానీ ఆయనను ఆత్మకూరుకు బదిలీచేయాలని పలువురు కోరుతుండగా ఆత్మకూరు గ్రంధాలయం బిక్యాటగిరిలో ఉందంటున్నారు. డివిజన్‌కేంద్రంగా అనేక కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేటుపరంగా దాదాపు 30 విద్యాసంస్థలు, అదీగాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, గురుకుల తదితర ప్రత్యేక విద్యాసంస్థలుండగా ఆత్మకూరు గ్రంధాలయాన్ని ఏ క్యాటగిరిగా మార్చకపోవడం విశేషం. అదీగాక ఆత్మకూరు గ్రంధాలయంలో వేలకొద్ది అన్ని రకాలు పుస్తకాలున్నాయి. అన్నివర్గాలకు అవసరమైన అన్ని పుస్తకాలున్నాయి. జిల్లాలో దాదాపు 50శాతం లైబ్రేరియన్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా అటు ప్రభుత్వం, ఇటు జిల్లా గ్రంధాలయసంస్థ లేదా ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఆత్మకూరు గ్రంధాలయాన్ని ఏగ్రేడ్‌గా మార్చాలని, రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈస్ట్ వుడ్స్ విద్యార్థి ప్రతిభ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ, బొమ్మరాజుచెరువు గ్రామ సమీపంలో ఉన్న ఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి ఏ.వెంకట హర్ష ఈనెల 9, 10వ తేదీ నరసరావుపేటలోని కోడెల శివ ప్రసాద్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పెంటత్లాన్ లేజర్ రన్ ఛాంపియన్ షిప్‌లో తృతీయ స్థానంతో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.యామిని దేవి వైస్ ప్రిన్సిపాల్. డిపి ప్రసాదులు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ యామినీదేవి, పిఈటి హుస్సేన్ అభినందించారు. ఇది తమ పాఠశాలకు గర్వకారణమని తెలిపారు.



# పుట్టుకతో లోపాలున్నవారికి ప్రభుత్వ సేవలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లాప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఉన్న బాలభవితకేంద్రంలో పుట్టుకతో ఏదేని లోపాలున్నవారికి వైద్యసేవలందిస్తున్నామని ఈకేంద్ర వైద్యాధికారి తెలిపారు. కొందరికి వంకరపాదాలు, గ్రహణమొర్రి, తదితర 12లోపాలుంటాయన్నారు. అలాంటి వారికి ప్రభుత్వబాలభవిత కేంద్రంలో వైద్యసేవలు లభిస్తాయన్నారు. పురిటిబిడ్డలనుండి 18సంవత్సరాలలోపు వారికి ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. న్యూరల్‌ట్యూబ్ డిఫెక్ట్‌లు, డౌన్‌సింద్రోమ్, గ్రహణమొర్రి, వంకరపాదాలు, పుట్టుకతోనే వినికిడిలోపం, సంక్రమిత కంటిపొర, గుండెసంబంధిత వ్యాధులు, నాడీమండల సమస్యలు, జ్ఞానపరంగా అభివృద్ధిలో ఆలస్యం, మాటలు సరిగా రాకపోవడం తదితర సమస్యలకు చికిత్స అందిస్తామన్నారు. ఈ కేంద్రంలో చిన్నపిల్లల వైద్యులు, వైద్యాధికారి, డెంటల్ వైద్యులు, సామాజిక కార్యకర్తతోపాటు మానసికంగా అభివృద్ధిలేని పిల్లలకు విడతలవారీగా సైకాలజిస్ట్ కౌన్సిలింగ్ చేస్తారన్నారు. శారీరక ఎదుగుదల లోపాలున్నవారికి ఫిజియోథెరపి సౌకర్యం కూడా ఉందన్నారు. ల్యాబ్ సౌకర్యంతోపాటు కంటివిభాగం, స్టాఫ్‌నర్సులు కూడా ఉన్నారని, అవసరమైన వారు ఈ బాలభవితకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మూన్నాళ్ళ ముచ్చటగా ప్రజలకు చౌకగా బియ్యం, కందిపప్పు సరఫరా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఆరునెలల క్రితం ధరల నియంత్రణలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు చౌకగా బియ్యం, కందిపప్పులను అందించేలా సరికొత్త నిర్ణయం తీసుకొంది. ఈమేరకు ఆత్మకూరులోని శ్రీ సింహాద్రిమెగాస్టోర్ వద్ద చౌకధరల సరుకుల పంపిణీని అప్పటి స్థానిక ఆర్డీవో కె.మధులత ప్రారంభించారు. ఆర్డీవో మధులత, తహశిల్దారు శివనాగిరెడ్డి, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి, సివిస్ డిప్యుటితహశిల్దారు తదితరులు ప్రజలకు బియ్యం, కందిపప్పులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మధులత మాట్లాడుతూ.. రాష్ట్రంలో ధరలనియంత్రణలో భాగంగా వినియోగదారుల వ్యవహారములు, ఆహార,పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల కమీషనర్, మేనేజింగ్ డైరెక్టర్ల సమక్షంలో ఈనెల8వతేదీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైస్‌మిల్లర్లు, పప్పుధాన్యల మిల్లర్లు, హెూల్‌సేల్,రిటైల్ వ్యాపారులు, అనబంధసంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారని పేర్కొన్నారు. దేశవాళీకందిపప్పు ఒక కెజి మార్కెట్లో 181రూపాయలుండగా వినియోగదారులకు 160రూపాయలకే అందించేలా, నాణ్యమైనస్టీమ్ బియ్యం (బిపిటిరకం)కెజి ధర మార్కెట్లో దాదాపు56రూపాయలుండగా 49రూపాయలకే అందించేలా, నాణ్యమైనరా బియ్యం కెజి మార్కోట్‌ధర 52.40రూపాయలుకాగా 48రూపాయలకే అందించేలా, ఈ బియ్యం, కందిపప్పులను ప్రత్యేక కౌంటర్లద్వారా అందించేలా నిర్ణయించారని ఆర్డీవో పేర్కొన్నారు. ఈమేరకు ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీడిపో ఎదుట ఉన్న సింహాద్రిమెగామార్ట్‌లో వినియోగదారుల సౌకర్యార్థం శనివారం ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించామని మధులత వెల్లడించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా బియ్యం నాశిరకంవి అని, కందిపప్పు ధర మార్కెట్లో ఉన్నవిధంగా ఉందంటూ క్రమీణా జనాలు వాటిని తీసుకునేందుకు ఇష్టపడలేదు. ఎవరూ రాకపోవడంతో ఈ కార్యక్రమం నిలిపివేశారు. ప్రభుత్వం ఏదేని కార్యక్రమం అమలుచేసేసమయంలో నిర్ణీత లక్ష్యాలు, నాణ్యత సక్రమంగా ఉండేలా, ప్రజాలకు లాభసాటిగా, ప్రయోజనకరంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# టీడీపీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లండి

**నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని, తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన టార్గెట్‌ను ఇచ్చిన సమయం కంటే ముందే పూర్తిచేయాలని వింజమూరు మండల నాయకత్వానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దిశా నిర్దేశం చేశారు. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు మంగళవారం రాత్రి వింజమూరు మండల నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా లక్ష్యానికి చేరుకోవాలని, తెలియ జేశారు. క్లస్టర్, యూనిట్, ఇన్‌చార్జ్‌లు బూత్ కన్వీనర్లతో, కలసి మండల నాయకత్వం ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. నాయకులు పార్టీ మరియు ప్రభుత్వ పరమైన, విషయాలను లేవనెత్తగా, వాటిని ఎమ్మెల్యే నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సీనియర్ నాయకులు, మంచాల శ్రీనివాసులు నాయుడు, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, ఎస్‌కే ఖాజావలి, జూపల్లి రాజారావు, వనిపెంట సుబ్బారెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, చల్లా శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ సృజన, రాయుడు, కోడూరు నాగిరెడ్డి, దొరస్వామి నాయుడు, కే.శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, వసంత రావు, గూడ నవీన్, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, భోజనపు ఆనంద్, తదితరులు ఉన్నారు.

## ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం

# చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కావ్య




**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయిస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం పై ఆర్డీవో, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దారిద్ర రేఖకు దిగువన దాదాపు 9వేల కుటుంబాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని, ఆ కుటుంబాలను ఆదుకునేందుకే పీ-4 పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కావలిని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, 2047వ సంవత్సరానికి కావలి ఏ విధంగా ఉండాలనే విధానాలపై డాక్యుమెంట్ తయారు చేసుకోవడం, ఆ విధంగా ప్రణాళికలు రూపొందించు కోవడం కోసం ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు పి4 పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశంలో మొట్ట మొదటి పీ-4 కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో దాదాపు 9వేల కుటుంబాలు దారిద్ర దిగువరేఖన ఉన్నందువల్ల, మరీ చాలా పేదరికాన్ని అనుభవిస్తున్నందువల్ల వాళ్ళందరినీ కూడా ధనవంతులు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ఈ కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందని, వారికి అవసరమైన అన్ని సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మారుస్తామని తెలిపారు. ఎవరికైతే ఆర్థిక స్తోమత ఉందో వారు ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని, ఆ కుటుంబానికి అండగా ఉండగలిగితే నిజంగా మన జీవితానికి ధన్యత ఉంటుందన్నారు. దేవుడి గుడికి దానం చేయడం కంటే మానవుడి జీవితాన్ని బాగుపరచగలిగితే అదే దేవుడు హర్షించే నిజమైన విషయమని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, ఎంపిడిఓ శ్రీదేవి, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, హౌసింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీఓలు, ఉద్యానవన శాఖ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకంలో.. జూనియర్ అసిస్టెంట్‌గా విధుల కేటాయింపు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తూ మరణించిన యరజాల కొండమ్మ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా ఆమె కుమారుడు యరజాల కొండలరావుకు జూనియర్ అసిస్టెంట్‌గా కండిషనల్ అపాయింట్మెంట్ ద్వారా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో బుధవారం కారుణ్య నియామకం పత్రాలను యరజాల కొండలరావు కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ రాజేశ్వరి, సూపరింటెండెంట్ ప్రవీణ్, విభాగం అధికారి రహీం పాల్గొన్నారు.


సూర్య

**విలేకర్లు కావలెను**

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


# నిర్లక్ష్య ఉపాధ్యాయుడి సస్పెన్షన్

- ఆదేశాలు జారీ చేసిన డీఈఓ
- 'ఆ అయ్యోరు పాఠశాలకు రారు' అంటూ సూర్య కథనం

సూర్య ఎఫెక్ట్

**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలం లింగం గుంట గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్న ఉపాధ్యాయుడు కృష్ణారావును విద్యాశాఖ అధికారులు సస్పెన్షన్ చేశారు. గ్రామంలో నలుగురంటే నలుగురు పిల్లలు ఉన్న ఈ స్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కృష్ణారావు పై అనేక ఆరోపణలు వస్తు న్నాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇష్టా నుసారంగా పాఠశాలకు దుమ్మా కొడుతూ స్కూల్‌కు తాళాలు వేస్తు న్నారని సూర్య పత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. ఆ అయ్యోరు పాఠశాలకు రారు అంటూ కథనం ప్రచురించడంతో స్పందించిన జిల్లా అధికారులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. కృష్ణారావు తరచుగా స్కూలుకు రాకపోవడం, ఇక్కడ సిబ్బంది పట్ల దురుసుగా వ్యవహరిం చడం, ప్రభుత్వాన్ని నమ్ముకుని పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు సరిగా విద్యను బోధించకపోవడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్న అధికారులు ఉపాధ్యాయుడు కృష్ణారావును సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ పాఠశాలకు మరొక ఉపాధ్యాయుడిని కేటాయించను న్నామని అధికారులు తెలిపారు. కాగా ఈ సమస్యని వెలుగులోకి తెచ్చిన సూర్య పత్రికకి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# కేసులను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఎస్సీ, ఎస్టీల అట్రాసిటీకి సంబంధించి నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. బుధవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సాధికార శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ త్రైమాసిక సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత మార్చి-2025 నెలలో నిర్వహించిన సమావేశానికి సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టు వివరాలు వివరించారు. యాక్షన్ టేకెన్ రిపోర్టులను కమిటీ సభ్యులకు సమావేశానికి ముందుగానే అందజేయాలని ఆయన సంబంధిత అధికారికి సూచించారు. ఈ త్రైమాసికానికి సంబంధించి 86 కేసులు పై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 35 కేసులకు.15 లక్షల రూపాయలు కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా చార్జిషీట్ నమోదు చేసి కాంపెన్సేషన్ ఇచ్చేందుకు 2.7 కోట్ల నిధులు అవసరమని ఆయన తెలిపారు. తదుపరి సమావేశం నాటికి కాంపెన్సేషన్ చెల్లింపు సంబంధించి సవివరంగా నిర్ణీత నమూనాలో వివరాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా ఏమైనా సమస్యలు ఉన్నాయని కమిటీ సభ్యులు అని అడిగారు. కమిటీ సభ్యులు లేవనెత్తన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ కొన్ని ఎస్టీ కాలనీలలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు కనీసం నిబంధన మేరకు పిల్లలు ఉండాలని తదనుగుణంగా అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు ఐసిడిఎస్ తగిన ప్రణాళికతో అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా కరేడు భూములు విషయానికి వస్తే 4800 ఎకరాలలో మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని అక్కడ నివసిస్తున్న వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరిగిందన్నారు. క్యాస్ట్ సర్టిఫికెట్లు మంజూరు మరియు ఆధార్ కార్డుల విషయమై ప్రత్యేక డ్రైవరు నిర్వహించడం జరిగిందని అని తెలిపారు. శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిందని ఈ సంవత్సరంలో ఇది రెండవసారి అని అని తెలిపారు. మానిటరింగ్ కమిటీ మీటింగ్ పెట్టేటప్పుడు అందరూ సభ్యులు మరియు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు హాజరయ్యేలా చూడాలని సంబంధిత అధికారిని కోరారు. అదేవిధంగా సంబంధిత శాఖలకు సంబంధించిన హెచ్వోడీలు కూడా హాజరుకావాలని ఆయన సూచించారు. సమావేశానికి సంబంధించి అజెండా వివరాలను ముందుగా సభ్యులకు అందజేయాలని ఆయన తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసేటప్పుడు అసెంబ్లీ సమావేశాలు ఇతర



కార్యక్రమాలను పరిగణకు తీసుకుని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, కమిటీ సభ్యులు ప్రవల్లిక, ఏసుబాబు, ప్రభాకర్, మరియు శ్రీరాములు స్వచ్ఛంద సంస్థల తరపున మురళీకృష్ణ యాదవ్ తదితరులు హాజరయ్యారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శోభారాణి గతంలో జరిగిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ లేవనెత్తిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టును సభ్యులకు సవివరంగా వివరించారు.

# జగన్ రెడ్డికి ఒక్క ఛాన్సే.. ఇక నో ఛాన్స్

- ఐదేళ్లూ మీ బిడ్డ బిడ్డ అంటూ ప్రజల బుడ్డ ముంచాడు
- వల్లభనేని వంశీ, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అమాయకులంట
- జగన్ రెడ్డి ఇంకా పెద్ద అమాయకుడేమో
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రతి గ్రామంలోనూ పండగలా సాగుతోందని, టీడీపీ కూటమి ప్రభుత్వ పాలన, చేస్తున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం విల్లివిరిసందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఒక్క మడమనూరులోనే పింఛన్లతో ఏడాదికిరూ.3.02 కోట్లు, తల్లికి వందనం రూ.61 లక్షలు, దీపం పథకంతో రూ.46 లక్షలు, అన్నదాత సుఖీభవ పథకంతో రూ.1.10 కోట్లు, రూ.69 లక్షలతో తాగునీటి పథకాలు, రూ.48 లక్షలతో సిమెంట్ రోడ్లు..మొత్తంగా ఒక్క ఏడాదిలో రూ.9.08 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం, ప్రతి ఊరిలో ప్రజలకు కోట్లాది రూపాయల విలువైన ప్రయోజనాలు చేకూరుతున్నాయి. వైసీపీ పాలనలో పనుల పేరుతో సొంత మనుషులకు దోచిపెట్టడం తప్ప ప్రజా ప్రయోజనాలను పట్టించుకోలేదు. లక్షలాది రూపాయలతో సైడ్ డ్రైన్లను అస్తవ్యస్తంగా నిర్మించారు.. ఒక్క కాలువలోనూ మురుగునీరు పారే పరిస్థితి లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్క మడమనూరులోనే కాదు.. నేను, రాజు, శృతి ఏ ఊరికి వెళ్లినా ఇదే అంశంపై ఫిర్యాదులొస్తున్నాయి. ప్రజలకు కష్టాలు తగ్గకపోగా కొత్త ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మన అమాయక బిడ్డ జగన్ రెడ్డి ఈ రోజు ఏదేదో మాట్లాడాడు. చంద్రబాబు నాయుడు వచ్చి అందరినీ వేధిస్తున్నారని నోటికొచ్చినట్టు మాట్లాడాడు. వైసీపీ పాలనలో చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి, దూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకరన్న, అస్మిత్, బీటెక్ రవి, ఉక్కు ప్రవీణ్, చింతమనేని ప్రభాకర్, చల్లా రామచంద్రారెడ్డి.. ఇలా చెప్పుకుంటూ పోతే అలుపు వస్తోంది. వల్లభనేని వంశీ, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి లాంటి అమాయకబిడ్డలపై కేసులు పెట్టి వేధిస్తున్నారంట. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దుర్మార్గాలకు నెలవుగా మార్చిన జగన్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏమనుకున్నా కూటమి ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని గాడిలో పెట్టింది. ప్రజలు జగన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చారు..ఆ ఛాన్స్ అయిపోయింది..ఇక నో ఛాన్స్.. అంటూ మీ బిడ్డ మీ బిడ్డ అంటూ ప్రజల బుడ్డ ముంచాడన్నారు. ఊరూరా అనుచరులతో కలసి అరాచకాలు జరిపిన కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫలితం అనుభవించక తప్పదు. దేగపూడి - బండేపల్లి కాలువ పనులను కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను తరిమేసి అర్ధంతరంగా ఆపేశాడు. ఆ పనులను తిరిగి చేపట్టి మనుబోలు మండల రైతుల చిరకాల కోరిక తీర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. భగవంతుడి దయ, ప్రజల ఆశీస్సులతో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి మంచి రోజులొచ్చాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకే ఆకస్మిక తనిఖీలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్ (ఆకస్మిక తనిఖీలు) ఎక్కువగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు వారి ఛాంబర్‌లో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (పిసి పిఎన్‌డిటి) అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రాపరేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకునేందుకు జిల్లాలో వైద్యశాలలు, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీ సభ్యులు, ఎన్‌జివోలు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత, డిఎస్‌పి రామారావు, డెమో కనకరత్నం, ఎన్‌జివో కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 19వ డివిజన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీని గ్రౌండ్ లెవల్లో సంస్థాగత నిర్మాణ దిశగా అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తూ పార్టీని చాలా బలోపేతం చేసి 2029 నాటికి తిరిగి మళ్ళీ నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అడ్డాగా మారుస్తున్న ఆనం విజయకుమార్ రెడ్డి.అలాగే బుధవారం సాయంత్రం 5 గంటలకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 19వ డివిజన్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం, చింతరెడ్డిపాళెంలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి కార్యాలయం నందు 19వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో రూరల్ సమన్వయకర్తగా ఆనం విజయకుమార్ రెడ్డి అనే నేను మీలో ఒక్కడిగా మీతో పాటు కలిసి మీతోనే రూరల్ సమన్వయ కర్త గా నేను కూడా పార్టీకి పని చేసి పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తని నాయకుడిగా తయారుచేసి ప్రతి నాయకుడికి సరైన పదవులు ఇచ్చి మీ ప్రతి ఒక్కరికి గుర్తింపు వచ్చేటట్టు చేసే భాధ్యత నేను తీసుకుంటాను అని తెలియజేయడం జరిగింది. అలాగే నెల్లూరు రూరల్ వై.సి.పి పార్టీలో ప్రతి ఒక్కరికి నేను 24గం అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరితో నేను ఆత్మీయంగా స్నేహంగా మీ అందరితో కలిసి ఉంటాను అని పార్టీ పరంగా మీ ప్రతి సమస్యని నా సమస్యగా భావించి మీకు అండ దండుగా ఉంటానని తెలియజేయడం జరిగింది. అనంతరం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 19వ డివిజన్ ఇంచార్జ్‌గా గొల్ల కామేశ్వరి ని నియమించారు. ప్రతి ఒక్క నాయకుడు మరియు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర అధ్యక్షుడు, 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ సునంద, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, 19వ డివిజన్ ముఖ్య నాయకులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎంప్లాయిస్ పెన్షనర్స్ విభాగ



అధ్యక్షుడు కనకట్ల మోహన్ రావు ముదిరాజ్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాషువా, 24వ డివిజన్ నాయకులు ఉడుత మురళి యాదవ్, సుధీర్ రెడ్డి,23వ డివిజన్ నాయకులు సుధీర్ రెడ్డి, 19వ డివిజన్ నాయకులు పరంధామయ్య, పి మస్తానయ్య,జె మంజులమ్మ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.